జగనన్నతోనే బలహీన వర్గాల అభ్యున్నతి

● కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్


తలమర్లవాండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న బీఎస్ మక్బూల్ అహ్మద్

నల్లచెరువు: జగనన్న పాలనలో బలహీన వర్గాలు ఆర్థికంగా అభివద్ధి చెందాయని వైఎస్సార్‌సీపీ కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ తెలిపారు. మంగళవారం తలమర్లవాండ్లపల్లి, తవళమర్రి, పంతులచెరువు పంచాయతీల్లోని గ్రామాల్లో స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఎమ్మెల్యే అభ్యర్థి మక్బూల్ అహ్మద్ మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో 600 అబద్ధపు హామీలతో అధికారంలోకి రాగానే మేనిఫెస్టోనే మాయం చేసిన ఘనుడు చంద్రబాబు అని విమర్శించారు. ప్రజల అండతో మళ్లీ జగనన్న సీఎం కావడం తథ్యమన్నారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి తనతో పాటూ అభ్యర్థి బోయ శాంతమ్మను అఖండ మైన మెజార్టీతో గెలిపించాలని కోరారు. హిందూపురం పార్లమెంట్ ఎన్నికల ఇంచార్జ్ వజ్ర భాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ కడపల మోహన్‌రెడ్డి, బీసీ సంఘం జాతీయ కార్యదర్శి బత్తల వెంకటరమణ. లీగల్ సెల్ జోనల్ ఇంచార్జ్ లోకేశ్వర్ రెడ్డి, జెడ్పీటీసీ అనిత, విశ్వనాథ్‌రెడ్డి, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ దశరథ నాయుడు, కన్వీనర్ బట్టీ హైదర్‌వలి, ఎంపీటీసీ జొన్నా సుజాత, సర్పంచులు స్వర్ణలత,ఆంజనమ్మ, టెంపుల్ చైర్మన్ దేవరింటి భాస్కర్‌రెడ్డి, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి రవికుమార్‌రెడ్డి, రైతు విభాగం జిల్లా కార్యదర్శి శ్రీధర్‌రెడ్డి, మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ నాగభూషణ, డైరెక్టర్ ఆదిమూర్తి,బీసీ సెల్ నాయకుడు లక్ష్మీపతి యాదవ్, నాయకులు మాధవ రెడ్డి,షెక్షావలిఖాన్, కల్లిపల్లి శ్రీనివాసులు, బావాఖాన్, ఎం.క్రిష్టారెడ్డి, రమణారెడ్డి, పోలం సూర్యశేఖర్‌రెడ్డి, మంజునాథ నాయుడు, జి.రమేష్‌నాయుడు, ఖరీంఖాన్, ఆకుల శ్రీనివాసులు, మణి, బలె సుధాకర్, గోపాల్‌రెడ్డి, వెంకటరెడ్డి, గఫూర్‌సాబ్,ఖాసీం ప్రభాకర్ రెడ్డి, అజీద్‌బాషా, మోహన్‌కుమార్, ఈశ్వరయ్య, ఎ. లక్ష్మీపతి, శేఖర్, పోలం శిద్దారెడ్డి, మెంబర్ వెంకటరమణ,చిన్నపల్లి హరి, పోలం రమణారెడ్డి, జబీవుల్లా, కరీంఖాన్, రాంకిషోర్‌రెడ్డి, పవన్, చెన్నక్రిష్ణ, వార్డు మెంబర్ నాగరాజు, రామన్న, రమేష్, క్రిష్టప్ప, మస్తాన్ వలి, ఇస్మాయిల్,బాబూ, జయరామిరెడ్డి పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


మక్బూల్ సమక్షంలో పార్టీలో చేరిన గాండ్లపెంట టీడీపీ నాయకులు


వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్న బూరుగుపల్లి వాసులు

గాండ్లపెంట: ఎన్నికలు సమీపిస్తున్న కొద్దీ మండలంలో టీడీపీ ఖాళీ అయ్యే పరిస్థితులు నెలకొన్నాయి. సోమవారం రాత్రి భారీగా యువకులు, టీడీపీ నాయకులు ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. పార్టీలో చేరిన వారికి ఆయన కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో మలమీదపల్లికి చెందిన మాజీ ఎంపీటీసీ, మాజీ వైస్ ఎంపీపీ ఎ.ఆదెప్పనాయుడు, దేవరచెరువుపల్లికి చెందిన గంగినాయుడుతో పాటు మండల కేంద్రానికి చెందిన యువకులు 30 మంది, తాళ్లకాల్వలో టీడీపీ నుంచి ఆరు టుంబాలు ఉన్నాయి. మాజీ ఎమ్మెల్యే అత్తార్‌చాంద్‌బాషా, ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసరెడ్డి, మండల పార్టీ ఇన్‌చార్జ్ శ్రీకాంత్‌రెడ్డి, కన్వీనర్ గజ్జల రవీంద్రారెడ్డి, మాజీ జెడ్పీటీసీ భాస్కర్‌రెడ్డి, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఫయాజ్‌అలీ, జేసీఎస్ కన్వీనర్ పోరెడ్డి చంద్రశేఖరరెడ్డి, రాష్ట్ర బీసీ కార్యదర్శి జక్కల నరసింహగౌడ్, మైనార్టీ కన్వీనర్ బహావుద్దీన్, గజ్జలలోకేశ్వరరెడ్డి,మండల కోఆప్షన్‌సభ్యుడు అమీర్‌ఖాన్,మాజీ కన్వీనర్ దామెదర్‌రెడ్డి, ఇక్బాల్, మాజీ జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు సీఎస్ అబ్దుల్‌రౌఫ్, మాజీ సర్పంచ్‌లు హుస్సేన్‌పీరా, గోపాల్‌రెడ్డి,గంగాధర్,యూనుస్, మాజీ డైరెక్టర్ ఫారూక్, మైను, మేకల నరసింహులు పాల్గొన్నారు.

కదిరి అర్బన్: బూరుగుపల్లికి చెందిన టీడీపీ నేత మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో పలువురు మంగళవారం కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్రబాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాల సమక్షంలో వైఎస్సార్‌సీపీ తీర్థం పుచ్చుకున్నారు. మక్బూల్ అహ్మద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో శేఖర్, శివయ్య, గంగప్ప, ఆంజనేయులు, రాజు, వెంకటప్ప,గోవిందు నాగరాజు, ఆదెప్ప, శ్రీనివాసులు, వెంకటరమణ, రామచంద్ర, గంగులప్ప ఉన్నారు.

తనకల్లు: మరాలపల్లికి చెందిన పలువురు టీడీపీ నాయకులు కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్ సమక్షంలో మంగళవారం వైఎస్సార్ సీపీలో చేరారు. మక్బూల్ అహ్మద్ వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలో చేరిన వారిలో టీ.రమేష్‌బాబు, టీ. నారాయణస్వామి, గిరప్పగారి నారాయణస్వామి, వెంకటేషు, రఘువీరానాయక్ ఉన్నారు. మాజీ సమన్వయకర్త ఇస్మాయిల్, నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీటీసీ వెంకటసుబ్బమ్మ, నాయకులు శ్రీనివాసులునాయుడు, నారాయణరెడ్డి, శ్రీకంఠారెడ్డి, రామ్‌దేశాయ్, చిదానందరెడ్డి పాల్గొన్నారు.

క్లుప్తంగా

కేతిరెడ్డిని మరోసారి గెలిపించండి


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని కోరుతున్న కేతిరెడ్డి సుప్రియ

ధర్మవరం రూరల్: ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డిని మరోసారి గెలిపించాలని ఎమ్మెల్యే సతీమణి కోరారు. మంగళవారం ఆమె పట్టణంలోని 37వ వార్డులో ఇంటింటా ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా ఫ్యాను గుర్తుకు రెండు సార్లు ఓటు వేయాలని ఆమె అభ్యర్థించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ కాచర్ల లక్ష్మీ, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి. రమాదేవి, నాయకులు రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

శివపురంలో టీడీపీకి పలువురు గుడ్‌బై


ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన శివపురంవాసులు

కనగానపల్లి: మండలంలోని శివపురం గ్రామంలో పలువురు టీడీపీ కార్యకర్తలు టీడీపీకి గుడ్‌బై చెప్పారు. ఎస్సీ కాలనీకి చెందిన హరిజన సుబ్రహ్మణ్యం, పెదరాయుడు, ముత్యాలు, నరేంద్ర మంగళవారం తోపుదుర్తి గ్రామంలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరారు. సీఎం జగన్ సంక్షేమ పథకాలకు మెచ్చి వైఎస్సార్‌సీపీలో చేరినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ మారుతిప్రసాద్, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ముమ్మరంగా ఎన్నికల ప్రచారం


ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

గాండ్లపెంట: నాయనివారిపల్లి, కొట్లపల్లి, పోతోల్లపల్లి, వద్దిరెడ్డిపల్లిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి హిందూపురం ఎంపీ అభ్యర్థి బోయశాంతమ్మ, కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ల 'ఫ్యాన్'గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల నాయకులు, సర్పంచ్‌లు, డైరెక్టర్లు, జెడ్పీ కోఆప్షన్ సభ్యులు, మాజీ సర్పంచ్‌లు, డైరెక్టర్లు, బీసీ కన్వీనర్లు, ఎస్సీ,ఎస్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపిన జగనన్న


డీటీపల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

తనకల్లు: జగనన్న నవరత్నాలు పథకాలతో పేదల జీవితాల్లో వెలుగులు నింపారని నియోజకవర్గ మాజీ సమన్వయకర్త ఎస్ఎండీ ఇస్మాయిల్ అన్నారు. ఎర్రబల్లివాండ్లపల్లి, డీటీ పల్లి, మబ్బేవారి పల్లి, ముళ్లోళ్లపల్లిలో మంగళవారం ఇంటింటా ప్రచారాన్ని నిర్వహించారు. ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులైన బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మైనార్టీ నాయకులు సాదత్ అలీఖాన్, మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, సర్పంచులు సురేష్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, ఎంపీటీసీ వెంకటసుబ్బమ్మ, నాయకులు అశోక్‌రెడ్డి, శ్రీనివాసులునాయుడు, భక్తవత్సలరెడ్డి, దేశాయి గణేష్‌రెడ్డి, బైక్ భాస్కర్‌రెడ్డి, మబ్బు మోహన్‌రెడ్డి, బీరప్ప, మహేశ్వర్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, నీలకంఠారెడ్డి, రామ్‌దేశాయ్, చిదానందరెడ్డి, బీఎస్ తబ్రేజ్, బీఎస్ కలాం, బీఎస్ నిజాం, తబ్రేజ్, ముస్తఫా, బాబా, బాలిరెడ్డి, జంగంరెడ్డి, వాల్మీకి సుధాకర్, ఇటుక వెంకటరమణ, కొండ్ల సుధాకర్, దొరస్వామి, శ్రీరాములు, పూల శీనా, ఆది పాల్గొన్నారు.

సంక్షేమ సారథి జగన్‌ను ఆశీర్వదించండి

తాడిమర్రి: సంక్షేమ పథకాల సారథి సీఎం జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిగా ఆశీర్వదించాలని డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి ఓటర్లను అభ్యర్థించారు. మండల కేంద్రంలో మంగళవారం ఆయన వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమ్మ ఒడి రూ.15 వేల నుంచి రూ.17 వేలు, వైఎస్సార్ చేయూత రూ.75 వేల నుంచి రూ.1.50 లక్షలు, అవ్వాతాతల పింఛన్లు రూ.3 వేల నుంచి రూ.3.500, రైతు భరోసా రూ.13,500 నుంచి రూ.16 వేలు పెంచాడన్నారు. రాష్ట్ర ప్రజల కోసం నిరంతరం శ్రమిస్తున్న జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిని చేసుకోవాలని ఆయన ఓటర్లను కోరారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాను గుర్తుపై ఓటు వేసి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి శాంతమ్మను గెలిపించాలని ఆయన ఓటర్లను కోరారు. మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్ మల్లప్పగారి మాధవరెడ్డి, ఉప సర్పంచ్ తాడిమర్రి రమణారెడ్డి, కో ఆప్షన్ సభ్యులు బాబా ఫక్రొద్దీన్, నాయకులు తాడిమర్రి శ్రీధర్‌రెడ్డి, బయపరెడ్డిగారి పెద్ద గంగిరెడ్డి, చిన్నగంగిరెడ్డి, నీరుగుట్టు శీనా, కే.విశ్వనాథ్, బండారు నారాయణస్వామి, బీసాని లక్ష్మన్న పాల్గొన్నారు.

జోరుగా వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారం


కుమ్మరవాండ్లపల్లిలో ప్రచారం చేస్తున్న నేతలు

కదిరి అర్బన్: కుమ్మరవాండ్లపల్లిలో మంగళవారం వైఎస్సార్‌సీపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ అమరనాథ్‌రెడ్డి, జేసీఎస్ కన్వీనర్ లింగాల మధుసూధన్‌రెడ్డి,యువజ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణికంఠనాయక్, సీనియర్ నేత బత్తల ఆదినారాయణ, ఎస్టీ సెల్ నేత క్రిష్ణానాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆరో వార్డులో...

కదిరి టౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు బోయ శాంతమ్మ, బీఎస్ మకూబ్‌ల్ అహ్మద్‌ను గెలిపించాలని మక్బూల్ అహ్మద్ తనయుడు బీ.ఎస్.ఆఖిల్ అహ్మద్ ప్రజలను కోరారు. మంగళవారం పట్టణంలోని 6 వార్డు కౌన్సిలర్ రామ్‌ప్రసాద్ ఆధ్వర్యంలో ఇంటింటా ప్రచారం చేపట్టారు. సీనియర్ నాయకులు వేమల ఫయాజ్, ఎస్కేయూ పాలక మండలి సభ్యుడు కొమ్ము భాస్కర్, విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు భాస్కర్, నాయకులు బాబ్జాన్, బాబా, రమణ, అల్తాఫ్, శాంతన్, ఫాజిల్, ఖాజా, అహ్మద్, షాన్వాజ్ తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలో చేరిక


ఎమ్మెల్యే కేతిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలో చేరిన దొరిగిల్లు టీడీపీ కార్యకర్తలు

ముదిగుబ్బ: దొరిగిల్లు గ్రామానికి చెందిన 15 కుటుంబాలు, గుంజేపల్లి గ్రామానికి చెందిన 10 కుటుంబాలు టీడీపీ నుంచి వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. వీరికి మంగళవారం రాత్రి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తన కార్యాలయంలో కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పార్టీలోకి చేరిన వారిలో దొరిగిల్లుకు చెందిన ప్రసాద్, పోతులయ్య, సాంబ, వరుణ్‌బాబు, రామచంద్ర, నగేష్, సూర్యనారాయణ, అలాగే గుంజేపల్లికి చెందిన చెన్నకేశవులు, ఓబుళేసు, రాము, ముసల్‌రెడ్డి, నాగభూషణ, శ్రీనివాసులు, అక్కులప్ప, రామక్రిష్ణ, నగేష్, శ్రీనివాసులు, గంగప్ప తదితరులు ఉన్నారు.


గుంజేపల్లి టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

బూటకపు హామీలు నమ్మి మోసపోవద్దు


పుల్లానారాయణపల్లిలో ప్రచారం చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి


సత్యమ్మ దేవతకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి

● ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి

తాడిమర్రి: మోసకారులైన చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కూటమి హామీలు నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రజలను హెచ్చరించారు. పుల్లానారాయణపల్లి, భీమరాయునిపేట గ్రామాల్లో మంగళవారం ఆయన డీసీఎంఎస్ చైర్మన్ తాడిమర్రి చంద్రశేఖర్‌రెడ్డి, ఎంపీపీ పాటిల్ భువనేశ్వర్‌రెడ్డి, జెడ్పీటీసీ పొరాళ్ల సావిత్రి, సింగిల్‌విండో అధ్యక్షులు వైటీ చంద్రశేఖర్‌రెడ్డి తదితరులతో కలసి ఇంటింటా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను(నవరత్నాలు) వివరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారం కోసం ఆచరణ సాధ్యం కాని హామీలతో గద్దె నెక్కి తర్వాత హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేసే నైజం చంద్రబాబుదన్నారు. చంద్రబాబు, పవన్ కళ్యాణ్ మాటలు నమ్మి ప్రతిపక్షానికి ఓటువేస్తే తీవ్ర ఇబ్బందులకు గురికాక తప్పదని ఆయన ప్రజలను హెచ్చరించారు. మాట తప్పని, మడమ తిప్పని నైజం వైఎస్ జగన్‌దన్నారు. కరోనాలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా ఎన్నికల హామీలను 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు.

సంక్షేమం, అభివృద్ధి కొనసాగింపు..

రాష్ట్రంలో గత ఐదేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగించేలా జగనన్న ఎన్నికల మేనిఫెస్టో విడుదల చేశారని ఎమ్మెల్యే తెలిపారు. సంక్షేమ పథకాల మొత్తాన్ని మరింత పెంచారన్నారు. వలంటీర్ వ్యవస్థతో లంచాలకు తావు లేకుండా సంక్షేమ పథకాలను ప్రజలకు అందించడమే కాకా ఇంటి వద్దకే పింఛన్, సబ్సిడీ బియ్యం అందిస్తూ దేశంలోనే ఏపీని ఆదర్శంగా నిలిపారని ఆయన పేర్కొన్నారు. 13న జరిగే పోలింగ్‌లో గుర్తు ఫ్యాను గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా శాంతమ్మను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. సింగిల్‌విండో మాజీ అధ్యక్షుడు పొరాళ్ల విజయభాస్కర్‌రెడ్డి, అగిలే శంకర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వడ్డి గోపాల్‌రెడ్డి, పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు జొల్లిరెడ్డి అశ్వర్థు, పార్టీ మండల కన్వీనర్ ఆర్వేటి రామాంజినేయులు, సచివాలయాల మండల కన్వీనర్లు మల్లప్పగారి మాధవరెడ్డి, అల్లే సాయినాథ్‌రెడ్డి, నాయకులు బాలకృష్ణారెడ్డి, లక్ష్మిరెడ్డి, మహేష్, సర్పంచ్ ఆదెప్ప, ఎంపీటీసీ చంద్రబాబు, మదమంచి మల్లికార్జున, సల్లాపురం బాలరమణారెడ్డి, యలక శ్రీనివాసరెడ్డి, హనుమంతరెడ్డి, తిమ్మారెడ్డి, బండారు పెద్దఓబిలేసు తదితరులు పాల్గొన్నారు.

సత్యమ్మ దేవతకు పూజలు

ధర్మవరం రూరల్: కామిరెడ్డిపల్లిలో వెలసిన సత్యమ్మ దేవతకు మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. సత్యమ్మ గుడి వద్ద నుంచి జెడ్పీ వైస్ చైర్మన్ కామిరెడ్డి సుధాకర్‌రెడ్డి, మండల ఉపాధ్యక్షులు రావులచెరువు ప్రతాప్‌రెడ్డి, పాటిల్ చెన్న క్రిష్టారెడ్డి, గ్రామ పెద్దలు తదితరులతో కలిసి గ్రామంలో ర్యాలీగా వెళ్లారు. కార్యక్రమంలో సర్పంచ్ సత్యమయ్య, మాజీ ఎంపీటీసీ వెంకటరామిరెడ్డి, నాయకులు సానే నరసింహారెడ్డి, మేడాపురం సూరి, కేశవరెడ్డి, రవీంద్రారెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, వీరారెడ్డి, అభి,చెన్నారెడ్డి, నాగిరెడ్డి, కట్టకిందపల్లి ఆనంద్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి, నరసింహారెడ్డి, రాజశేఖర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించండి


ఫ్యాన్ గుర్తుకు ఓటేయాలని అభ్యర్థిస్తున్న నాయకులు

ఎన్పీకుంట: వైఎస్సార్‌సీపీ ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులను బోయ శాంతమ్మ, బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించాలని వైఎస్సార్‌సీపీ నాయకులు కోరారు. మంగళవారం ఎద్దులోల్లపల్లి, గెంగినాయునిపల్లి, హరిజనవాడ, ఎర్రవంకలవారిపల్లి, మరికొమ్మదిన్ని, నల్లగుట్టపల్లి, జౌకలలో మండల కన్వీనర్ కొత్తరంగారెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషా, సింగిల్ విండో అధ్యక్షుడు జగదీశ్వర్‌రెడ్డి, సీనియర్ నేత బాలక్రిష్ణనాయుడు, జేసీఎస్ కన్వీనర్ ఆదినారాయణ రెడ్డి, వైస్ ఎంపీపీ కేశవరెడ్డి, ఎంపీటీసీ తిమ్మారెడ్డి లు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. స్థానిక సర్పంచ్ భారతమ్మ, కోఆప్షన్ సభ్యుడు సుబహాన్, వాటర్‌షెడ్ చైర్మన్లు ఓబుళరెడ్డి, బయారెడ్డి, క్రిష్టారెడ్డి, గ్రామ కన్వీనర్లు వెంకటేశ్వర్లు, అస్లం, బీసీ సెల్ కన్వీనర్ ఆదెప్పనాయుడు, మాజీ ఎంపీపీ సోమిరెడ్డి, మాజీ మార్కెట్‌యార్డ్ చైర్మన్ రాఘవయ్య, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ జయరామిరెడ్డి, మాజీ మండల కన్వీనర్ బాబాఫకృద్దీన్, స్థానిక నాయకులు తిరుమలనాయుడు, సుబ్బారెడ్డి, రంగారెడ్డి, రామాంజులురెడ్డి, ఖాదర్‌వలి, షరీఫ్, బుల్లెట్ బాబా, నరసింహనాయుడు, భాస్కర్‌రెడ్డి, అల్లాబక్షు, సత్యనారాయణరాజ్, మహబూబ్‌బాషా, మాధవరెడ్డి, హరిహరప్రసాద్‌రెడ్డి, ప్రకాష్, సిద్దారెడ్డి, అనిల్‌నాయుడు, పుల్లారెడ్డి, కిష్టా, రెడ్డప్ప, వెంకటేష్ పాల్గొన్నారు.

మోసకారి చంద్రబాబు మాటలు నమ్మొద్దు


పార్టీలో చేరిన వారికి కండువాలు వేస్తున్న నేతలు

తలుపుల: ఆచరణ సాధ్యం కాని హామీలిచ్చే మోసకారి చంద్రబాబు మాటలు నమ్మొద్దని కదిరి ఎన్నికల ఇన్‌చార్జ్ పూల శ్రీనివాసులురెడ్డి ప్రజలకు సూచించారు. గుండువారిపల్లి, తలుపుల పంచాయతీలోని గ్రామాల్లో మంగళవారం ఆయన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వజ్ర బాస్కర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే అత్తార్ చాంద్‌బాషాతో కలిసి ప్రచారం నిర్వహించారు. ఫ్యాన్‌గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మలను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలోసింగిల్ విండో మాజీ అధ్యక్షుడు గిరిదర్‌రెడ్డి, సేవాదళ్ జోనల్ ఇన్‌చార్జ్ డీకే బాబు, కన్వీనర్ పయాజ్ అహమ్మద్, ఎంపీపీ రఫినాయక్, మాజీ జెడ్పీ వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ సురేంద్రారెడ్డి, మాజీ సర్పంచ్ సూర్యనారాయణరెడ్డి, సర్పంచ్‌లు మల్లినాయుడు, కొండారెడ్డి, దివాన్‌వలి, ఎంపీటీసీ రాధమ్మ, బావాజి, జేసీఎస్ కన్వీనర్ టోపీరమణ, మాజీ ఎంపీపీ కుళ్ళాయప్ప,నాయకులు వివేకానందరెడ్డి, రాజగోపాల్‌రెడ్డి, ఉత్తారెడ్డి, శివారెడ్డి, యరమరెడ్డి, సదారెడ్డి, అక్కుల్‌రెడ్డి పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీని మరవలేం.

తూపల్లికి చెందిన వార్డు సభ్యురాలు చంద్రవేణమ్మ, వైఎస్సార్‌సీపీ కార్యకర్త భాస్కర్‌రెడ్డికి ఇటీవల టీడీపీ నేతలు బలవంతగా కండువా వేశారు. అయితే తల్లిలాంటి పార్టీకి అన్యాయం చేయలేమని, బతికినన్నాళ్లు వైఎస్సార్‌సీపీలో ఉంటామని వారు ప్రకటించారు. ఈ మేరకు వారికి ఎన్నికల ఇన్‌చార్జి పూల శ్రీనివాసులురెడ్డి కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.

మక్బూల్ అహ్మద్‌ను గెలిపించుకుందాం


వార్డులో ప్రచారం చేస్తున్న బీఎస్ దిల్షాద్ పర్వీన్

కదిరి టౌన్: ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి బీఎస్ మక్బూల్ అహ్మద్‌ను గెలిపించుకుందామని ఆయన సతీమణి బీఎస్ దిల్షాద్ పర్వీన్ ఓటర్లను కోరారు. మంగళవారం పట్టణంలోని 34వ వార్డులో కౌన్సిలర్ బొబ్బిలి రవి ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం చేపట్టారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ గంగాదేవి, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ వేమల ఫర్హానా ఫయాజ్, నాయకులు షాను, సలామ్ బీడి ఆదిల్, సనావుల్లా, పరికి ఫైరోజ్, ఇర్ఫాన్ పాల్గొన్నారు.

అభివృద్ధి ఓర్వలేక ఎల్లో మీడియా కుట్రలు

చెన్నేకొత్తపల్లి: నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ధి ఓర్వలేక ఎల్లో మీడియా కుట్రలు పన్నుతోందని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ నర్శిరెడ్డి, జెడ్పీటీసీ గోవిందరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని వారు విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందే నామాల నుంచి మేడాపురం వరకు తారురోడ్డు పనులకు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి భూమి పూజ చేశారని తెలిపారు. ఇందుకోసం జెడ్పీ నుంచి 15వ ఆర్థిక సంఘం నిధులు మంజూరైనట్లు వెల్లడించారు. రోడ్డు పనులు పూర్తయితే ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డికి ఎక్కడ మంచి పేరు వస్తుందో అని భయపడి ఎల్లోమీడియా తప్పుడు వార్తలు ప్రచురిస్తోందని మండిపడ్డారు. ఎన్నికల కోడ్ అమల్లోకి రాకముందు ప్రారంభించిన పనులపై రాజకీయం చేయడం దుర్మార్గమన్నారు. ప్రజలు ఇబ్బందులు తెలుసుకుని నామాల మేడాపురం, ఓంటికొండ వెంకటాంపల్లి తదితర గ్రామాల్లో రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే ప్రారంభించారన్నారు. కార్యక్రమంలో నాయకులు నారాయణ స్వామి, మనేరు నరసింహులు, సిద్దప్ప పాల్గొన్నారు.

● వైఎస్సార్‌సీపీలో చేరిక


ఉప్పనేసినపల్లి టీడీపీ కార్యకర్తలను పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే కేతిరెడ్డి


ఎమ్మెల్యే సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరిన మల్కాపురం టీడీపీ కార్యకర్తలు

ధర్మవరం రూరల్: ఉప్పనేసినపల్లి, మల్కాపురం గ్రామాలకు చెందిన పలు టీడీపీ కుటుంబాలు మంగళవారం ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సమక్షంలో వైఎస్సార్‌సీపీలోకి చేరాయి. పార్టీలోకి చేరిన వారికి ఎమ్మెల్యే కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మెల్యే చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులమై తామంతా వైఎస్సార్‌సీపీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో శాప్ డైరెక్టర్ ఓబిరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్ చిగిచెర్ల శ్రీనివాసరెడ్డి, చిగిచెర్ల ఉప సర్పంచ్ ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'మా సంపూర్ణ మద్దతు కేతిరెడ్డికే'


ఎమ్మెల్యేకి మద్దతు ప్రకటించిన రాంపురం టీడీపీ నాయకులు

ధర్మవరం రూరల్: మా సంపూర్ణ మద్దుతు ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డికే అని రాంపురం గ్రామానికి చెందిన పలువురు టీడీపి నాయకులు ప్రకటించారు. మంగళవారం కామిరెడ్డిపల్లికి విచ్చేసిన ఎమ్మెల్యేని రాంపురం గ్రామానికి చెందిన పలువురు టీడీటీ నాయకులు కలిసి తమ మద్దతును తెలియజేశారు. ముక్కూమొఖం తెలియని బీజేపీ అభ్యర్థి సత్యకుమార్ కంటే నిత్యం ప్రజల మధ్యన ఉంటూ వారి సమస్యలను తెలుసుకొని పరిష్కరిస్తున్న ఎమ్మెల్యేకు మద్దతు తెలపడం సంతోషంగా ఉందన్నారు.

జనరంజకం.. జగనన్న మేనిఫెస్టో


ప్రజలకు మేనిఫెస్టోను వివరిస్తున్న కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి

బత్తలపల్లి: జగనన్న ఎన్నికల మేనిఫెస్టోను జనరంజకంగా రూపొందించారని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి సోదరుడు కేతిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మండలంలోని 11 గ్రామ సచివాలయాల్లోనూ ఆయన విస్తృతంగా పర్యటించి ప్రజలతో సమావేశం ఏర్పాటు చేసి మేనిఫెస్టోపై ప్రజలకు వివరించారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో ఓటర్లంతా ఫ్యాన్ గుర్తుకు ఓటేసి ధర్మవరం అభ్యర్థి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి, ఎంపీ అభ్యర్థి బోయ శాంతమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. వైఎస్సార్‌సీపీ రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కమతం ఈశ్వరయ్య, సొసైటీ అధ్యక్షుడు చల్లా శ్రీరాములు, మండల కన్వీనర్ మాదిరెడ్డి జయరామిరెడ్డి, మాజీ కన్వీనర్ బగ్గిరి బయపరెడ్డి, పోట్లమర్రి సర్పంచు అక్కిం దామోదర్, ఎంపీటీసీ సభ్యులు తొప్పెట ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకే పట్టం కట్టండి


కనగానపల్లిలో చిరు వ్యాపారులను ఓటు అభ్యర్థిస్తున్న తోపుదుర్తి శైలజారెడ్డి

కనగానపల్లి: సంక్షేమ పాలనకే ప్రజలు మళ్లీ పట్టం కట్టాలని వైఎస్సార్‌సీపీ నేతలు తోపుదుర్తి శైలజారెడ్డి, గంగుల భానుమతి కోరారు. మంగళవారం కనగానపల్లిలో ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి తరపున ప్రచారం చేపట్టారు. ఎంపీగా బోయ శాంతమ్మ, ఎమ్మెల్యేగా తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు. ఎంపీపీ కుంపటి భాగ్యమ్మ, జెడ్పీటీసీ మారుతి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అమరనాథరెడ్డి, యూత్ కన్వీనర్ అశోక్, డైరెక్టర్ ప్రభాకర్, మాజీ జెడ్పీటీసీ అంకె లక్ష్మన్న, నాయకులు నాగముని, గౌడ్ నాగేష్, భూలక్ష్మి, రుక్మిణమ్మ, లక్ష్మీనారాయణ, అంకె నాగేంద్ర, పోతలయ్య, రవి, అలమూరప్ప, రమేష్, కృష్ణారెడ్డి, కుళ్లాయప్ప పాల్గొన్నారు.